## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**- బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో టిఎక్స్ ఆస్పత్రి బంజారాహిల్స్ ఆధ్వర్యంలో డాక్టర్ వైభవ్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆదివారం చేవెళ్ల మండలం ఉరేళ్ల గ్రామ పంచాయతీ వద్ద మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.మెగా వైద్య శిబిరంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారని తెలిపారు. ప్రజలకు ఉచితంగా షుగర్ టెస్ట్, బ్లడ్ టెస్ట్, ఈసీజీ, దంత పరీక్షలు కంటి పరీక్షలు చేశామని వారికి రిపోర్టు అందజేశామన్నారు. అలాగే కళ్ళజోళ్ళు ఉచిత మందులు ఇచ్చామన్నారు. ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల పార్టీ అధ్యక్షులు అనంత్ రెడ్డి, ఉరెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, గ్రామ డిప్యూటీ సర్పంచ్ విటలయ్య వార్డు సభ్యులు, శ్రీనివాస్, శర్వలింగం, అశోక్, జయసింహారెడ్డి, భాస్కర్, కరుణాకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శివ స్వాముల పడి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు

**- భువనేశ్వరి సహిత మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం అందజేసిన వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో శ్రీ భువనేశ్వరి సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం శివ స్వాములు మహ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి చేవెళ్ల బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ భువనేశ్వరి సహిత మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి కుమారుడు బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఒక లక్ష వెయ్యి రూపాయలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, శర్వలింగం, ఆంజనేయులు గౌడ్, ఇంద్రసేనారెడ్డి, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆదెల్ల శ్రీనివాస్, చేకూరి ప్రవీణ్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, జయసింహ, అఖిల్ సందీప్, ఆనంద్, శ్రీతం, గ్రామ ప్రజలు శివ స్వాములు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపాలి

**- రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చేవెళ్ల ఇంచార్జి బ్యాతల శివశంకర్ మాదిగ**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేద్దాం**

**- చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ**



**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):**

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చేవెళ్ల ఇంచార్జి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చేవెళ్ల ఇంచార్జి బ్యాతల శివశంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ. ఫిబ్రవరి 7న జరగాల్సిన లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ఉద్యమం తాత్కాలికంగా వాయిదా పడిందని రేపు 24న హైదరాబాదు లో రాష్ట్ర సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన షమీమ్ అక్తర్ కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక తప్పుల తడకగా ఉందని శాస్త్రీయంగా విచారణ జరపలేదని తెలిపారు. మాదిగలకు కచ్చితంగా 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాదిగలు ఎండగడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖానపురం గ్రామ అధ్యక్షుడు ఈదుల పల్లి రాములు, గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు గాజుల గూడెం వెంకటేష్, కందవాడ గ్రామ అధ్యక్షుడు రాయిని మహేందర్, గుండాల గ్రామ అధ్యక్షుడు మల్లేష్, దామరగిద్ద గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ లో నిర్మించబోయే నూతన మార్కెట్ కు అనుమతులు మంజూరు చేస్తాం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**



కోహెడలో నూతనంగా నిర్మించబోయే మార్కెట్ కు పరిపాలన అనుమతులు మంజూరుచేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్ సురేంద్ర మోహన్ అన్నారు.ఆదివారం ప్రభుత్వ ఆదేశాలతో కోహెడ లో నిర్మించబోయే నూతన మార్కెట్ ప్రాంతాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.అనంతరం బాటసింగారంలో కొనసాగుతున్న పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలను పరిశీలించి పాలకవర్గం సిబ్బందితో భేటీ అయ్యారు. బాటసింగారంలో నడుస్తున్న పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని పాలకవర్గం అధికారులతో కలిసిఅక్కడ జరుగుతున్న క్రయవిక్రయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ఉన్నదని త్వరలో ఆయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని, కొద్దిరోజుల్లోనే అతి త్వరలో సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని అన్నారు. దాదాపు 200 ఎకరాలలో 2900 వందల కోట్లతో ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.ఇక్కడ మార్కెట్ కి విచ్చేసే రైతులకు గాని వినియోగదారులకు గాని ఉత్పత్తుల అమ్ముకునే వర్తకులకు గాని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు అవకాశంఉందన్నారు. ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్, కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమా మహేశ్వర రావు,వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ చైర్మన్ నందు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవ్ లాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంత్ సేవ్ లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు సరూర్నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా బజార సాంస్కృతిక సాంప్రదాయం తో కలకారులకతో నిర్వహించారు ముఖ్య అతిథి గా విచ్చేసిన అడిషనల్ డి. సి. పి రాందాస్ తెజావత్ మాట్లాడుతూ సంత్ సేవ్ లాల్ మహారాజ్ స్ఫూర్తి ని నేటి యువతరం ఆదర్శం గా తీసుకొని ముందుకు వేళ్ళిన అవసరం ఎంతైనా ఉంది అని అలానే రాబోయే యువతకు సంత్ సేవ్ లాల్ మహారాజ్ చరిత్ర ని తీసుకోవాలి అని అన్నారు అలాగే బంజార ప్రజానీకం రాజకియం గా ఆర్థికంగా బలంగా స్థిరపడే ల తయారు అవ్వాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఏ. సి పి. వెంకన్న, మద్దిమడుగు ఆంజనేయ స్వామి పీఠాదీపతి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ జాదవ్ రాజ్ కుమార్, డా. సీతారాం నాయక్, వెంకట్ బంజార, వెంకట్ నాయక్, సిరి నాయక్ మరియు బంజార విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏగూరు హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం..




**జడ్చర్ల : ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**

ఎగూరు ప్రైమ్ హాస్పిటల్ వారి ఐదవ వార్షికోత్సవ సందర్భంగా (ఏగూరు నెస్ట్) గర్భిణి స్త్రీల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం సోమవారం 24 నుండి మార్చి 1 వరకు ఆరు రోజుల పాటు మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు. ఏగూరు హాస్పిటల్ నందు వైద్య శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఓపి చూడబడునని, నార్మల్ డెలివరీకి గాను వ్యాయామాలు మరియు సూచనలు, రక్త పరీక్షల యందు 25% రాయితీ , మందులలో 15% రాయితీ ఇవ్వబడునని అదేవిధంగా గర్భసంచి సమస్యలు గానీ ఋతు చక్ర సంబంధిత వ్యాధులకు ,ఇతర స్త్రీల సంబంధిత వ్యాధులకు ఉచిత కన్సల్టేషన్ ద్వారా చూడబడునని జడ్చర్ల పట్టణ మరియు పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కనిపించకుండా పోయిన రేనివాట్ల గ్రామ వ్యక్తి మృతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి23:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం రెనివట్ల గ్రామానికి చెందిన సిరిగని రాములు 50 సంవత్సరాలు కనిపించకుండా పోవడంతో మిస్సింగ్ కేసు నమోదైన విషయం తెలిసిందే అయితే ఆదివారం రోజు మధ్యాహ్నం అందాజా 1:00 సమయంలో ఒక వ్యక్తి పెదిరిపాడు గ్రామ శివారులోని కనకరాయిని గుట్ట (సర్వే నంబర్ 174)లో ఒక మామిడి చెట్టుకు లుంగీతో ఉరి వేసుకుని చనిపోయి ఉండగా చుట్టూ పక్కల పొలం వాళ్ళు సమాచారం ఇవ్వగా ఖాజీపూర్ కు చెందిన చంద్రప్ప ( మృతుని బావ), ఫిర్యాదురాలు నరసమ్మని తీసుకొని వెళ్లి చూడగా చనిపోయినది తన భర్త సిరుగని రాములు అని గుర్తించడమైనది. శవము కుళ్ళిపోయిన స్థితిలో ఉండి దుర్వాసన వస్తుంది. పోస్టుమార్టం నిమిత్తము శవమును నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. పోస్టుమార్టం నివేదిక పొందిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతామని మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

# వరుకోలు కళాధర్‌కు యూజీసీ నెట్-పీహెచ్డీ అర్హత

- రెగ్యులర్ విద్య ద్వారా బిటెక్ టెక్ పట్టాలు
- దూరవిద్య ద్వారా ఆర్ట్స్ యూజీలు, పీజీలు
- ఉన్నచోటు నుండే ఉత్తమ విద్యా ప్రయాణం
- విద్యార్థిలోకానికి హుస్నాబాద్ యువకుడి స్ఫూర్తిదాయక విజయం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):**

సమాజ హిత పరిశోధన, అకాడెమిక్ రంగాల్లో అత్యున్నత అర్హతలలో ఒకటైన యుజిసి-నెట్ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష ఫలితాలు తాజాగా ఆదివారం విడుదలయ్యాయి. లక్షలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలో పోటీ పడుతుంటే అతికొద్దిమంది మాత్రమే విజయం సాధించి ఆయా శాస్త్రాల్లో 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' (పీహెచ్డీ) అర్హత పొందుతారు. ఈ కోవలోనే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన వరుకోలు కళాధర్ తన అసాధారణ విద్యాభ్యాసం, కృషి, పట్టుదలతో ఈ యూనియన్ గ్రాంట్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్-పీహెచ్డీ (యుజిసి నెట్-పిహెచ్డి) ద్వారా పీహెచ్డీ అర్హత సాధించారు. ఎటువంటి ట్యుటోరియల్స్ కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండానే స్వతహాగా చదివి కళాధర్ సాధించిన విజయం ఓ ప్రత్యేకతను కలిగి ఉంది. సాధారణంగా, విద్యార్థులు ఒకే కోర్సును కొనసాగిస్తూ తమ విద్యను అభ్యసిస్తారు. కానీ కళాధర్, రెగ్యులర్ స్టడీస్ లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్) తదితర టెక్నికల్ విద్యలు పూర్తి చేసి, దూరవిద్య ద్వారా పలు పీజీలలో ఒకటైన 'చరిత్ర విజ్ఞానశాస్త్రం' లో పీజీ (ఎం.ఎ-హిస్టరీ) పూర్తిచేసి, ఇప్పుడు పీహెచ్డీ అర్హతను సాధించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఇది విద్యకు ఒకే విధమైన విద్యామార్గం అడ్డంకి కాదని నిరూపించే గొప్ప ఉదాహరణ. యుజిసి నెట్-పిహెచ్డి అర్హతను పొందడం అంటే ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో, విద్యా సంస్థల్లో పీహెచ్డీ ప్రవేశాలకు తలుపులు తెరవడం. జాతీయస్థాయిలో ఏ యూనివర్సిటీలోనైనా భవిష్యత్తులో పీహెచ్డీ తో అధ్యాపక ఉద్యోగాలు, రీసెర్చ్ అసిస్టెంట్ పోస్టులు, ప్రభుత్వ రంగంలోని అనేక పరిశోధనా అంశాలు దీనితో నిర్వహించ వచ్చు. ఈ అర్హతను పొందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రముఖ విశ్వ విద్యాలయాల్లో నేరుగా పీహెచ్డీకి ఎంపికకు



అర్హులు. ఈ క్రమంలో వీరు పీహెచ్డీ పూర్తి చేసి పోస్టు గ్రాడ్యుయేట్ పీజీ విద్యార్థులకు ప్రొఫెసర్ స్థానానికి చేరుకోవచ్చు. జ్ఞానసమాజంలో విద్యాధికులుగా స్థానం సంపాదించిన వీరికి విద్యా మరియు పరిశోధన రంగాల్లో స్థిరమైన భవిష్యత్తు ఉంటుంది. పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వరుకోలు కళాచందర్-దేవేంద్ర దంపతుల పెద్దకుమారుడైన సదరు కళాధర్ కు విద్య పై మొదటి నుండి మక్కువ ఎక్కువ. కళాధర్ పొందిన ఈ అచీవ్మెంట్ పై తమతమ సహచర గణాలు, ఉపాధ్యాయ, రాజకీయ, వ్యాపార వర్గాల గణాలు, హితులు, ప్రముఖులు, జర్నలిస్టులు, తెలిసిన వారంతా అభినందనలు తెలిపారు. ఇతర విద్యార్థులకు ప్రేరణ: సదరు కళాధర్ సాధించిన ఈ అర్హత విద్యను నమ్మి, కష్టపడి చదువుకుంటే ఎప్పుడైనా, ఎవరైనా ముందుకు వెళ్లవచ్చనే సందేశాన్ని అందిస్తుంది. "విద్యలో మార్గం ఏదైనా కావొచ్చు, గమ్యం అయితే ఒకటే - విజయం" అని కళాధర్ నిరూపించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని సహనంతో, పట్టుదలతో సిద్ధమైతే, అకాడెమిక్ రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చు. మొత్తం మీద వరుకోలు కళాధర్ యొక్క యూజిసి నెట్-పీహెచ్డీ అర్హత సాధన విద్యార్థులకు ఓ మార్గదర్శకం. ఈ ప్రేరణతో మరెందరో విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆశిద్దాం.

# సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి దూరం

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటే మానసిక ఒత్తిడి తగ్గి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి సుభాష్, చైర్మన్ వడ్డేపల్లి బాలకృష్ణలు అన్నారు. శనివారం రాత్రి పాఠశాల యాన్యువల్ డే కార్యక్రమంలో భాగంగా పేరెంట్స్ తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేతలు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు ధ్యేయంగా వారి చదువులో ప్రణాళికను రూపొందించి ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. చదువుతోపాటు అనేక రంగాలలో విద్యార్థులు ఎదిగేలా తల్లిదండ్రులు కూడా తోడ్పాటు అందించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు శాస్త్రీయ పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత బయటికి వస్తుందని అన్నారు. చదువులో శాస్త్రీయ పద్ధతి అలవాటు చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ముఖ్యంగా ఇండియా అభివృద్ధి గురించి, ఇస్రో గురించి ,మొబైల్ వాడకం వలన



జరిగే నష్టం గురించి పిల్లలు చక్కటి ప్రదర్శనను ప్రదర్శించారు. అనంతరం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీజ, వినాయక రావు, గసీమ సింహ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం అధ్యక్షులు మల్లేష్ గౌడ్

**కొల్చారం (ప్రజాజ్యోతి)**

సమాజ సేవ కోసం కృషి చేసే విద్యావేత్త అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఓటర్ల ను అభ్యర్థించారు. ఆదివారం నాడు మండల పరిధిలోని రాంపూర్, కిష్టాపూర్, పోతం శెట్టి పల్లి,సంగాయి పేట్, వరిగుంత్తం, రంగంపేట్ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు నాగులాగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో మరెల్లి అనిల్, గోవర్ధన్, ఆగం గౌడ్, నెల్లి రాజు,తదితరులు ఉన్నారు.



